# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 19**



నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవడా అరవింద బాబు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్స్ అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మంగళవారం నాడు టీడీపీ కార్యక్రమం లో ఒక సమావేశంలో అయన మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా, సమాజం యొక్క ప్రతి అడుగులోనూ ప్రస్ఫుటంగా నిలిచే ఆత్మీయ కళ అని అన్నారు. అంతేకాకుండా, పత్రికా రంగం, సామాజిక కార్యక్రమాలు, రాజకీయాలు, సాంస్కృతిక వేడుకలు ఏ చోట చూసినా ఫోటోగ్రాఫర్స్ శ్రమ ఎంతో అమూల్యం. వారి కృషి వలన సమాజం చరిత్రను, సత్యాన్ని, అందాన్ని పదిలపరచడం జరుగుతోంది అని అన్నారు. ఈ ప్రత్యేక దినంలో, మీ అందరి అంకితభావం, ప్రతిభ, కష్టానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నరసరావుపేటలో ఘనంగా ట్రాక్టర్ ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న మంత్రివర్యులు అచ్చన్నాయుడు మరియు డా. చదలవడా అరవింద బాబు**

**నరసరావుపేట పురావిధులు పసుపు మాయంతో మారిపోయాయి -వేలాదిగా పాల్గొన్న అభిమానులు ప్రజలు**









**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 19**

నరసరావుపేట మరియు రొంపిచర్ల మార్కెట్ యార్డు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా మంగళవారం నరసరావుపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో సుమారు 300 ట్రాక్టర్లతో రైతులు ఉత్సాహంగా పాల్గొని, వినుకొండ రోడ్ నుండి భువనచంద్ర టౌన్ హాల్ వరకు జాతర వాతావరణాన్ని నెలకొలిపారు. కార్యక్రమానికి ముఖ్యటిధులుగా రాష్ట్ర మంత్రివర్యులు అచ్చన్నాయుడు మరియు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవడా అరవింద బాబు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని వేలాది కార్యకర్తలు, అభిమానులు, రైతులు ఘనంగా స్వాగతించి ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం భారీ బహిరంగ సభ జరిగింది. సభలో మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ ముందుగా అమరులయిల కోడెల శివ ప్రసాద్ చేసిన మంచి పనులగురించి గుర్తు చేశారు ఆయన నరసరావుపేటలో అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని పార్టీకి ఎంతో సేవ చేశారని కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి ఘాట్ రోడ్డు వేసి నరసరావుపేట ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటుగానే మిగిలిపోయిందని అన్నారు. అనంతరం రైతుల గురించి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు న్యాయమైన ధరలు అందించేలా సమగ్ర చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తదుపరి ఎంఎల్ఏ చదలవడా అరవింద బాబు రొంపిచర్ల మార్కెట్ యార్డు కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారోత్సవం చేయించారు అనంతరం అయన మాట్లాడుతూ, నరసరావుపేట, రొంపిచర్ల మార్కెట్ యార్డులు రైతుల ఆర్థికాభివృద్ధికి పునాది కావాలని, రైతు సంక్షేమమే నిజమైన రాష్ట్రాభివృద్ధి అని పేర్కొన్నారు. భవిష్యత్తులో రైతులకు మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ర్యాలీ భారీగా ప్రజలు, రైతులు, ట్రాక్టర్లతో ర్యాలీని నిర్వహించి పట్టణాన్ని సందడిమయం చేశారు. నిరంతర కేరింతల నడుమ ప్రమాణస్వీకారోత్సవం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మరియు బిజెపి నాయకులు, జనసేన నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేదలకు సహాయం అందించాలి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.19**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బుచ్చి రామ్ ప్రసాద్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన సందర్భంగా, ఆయన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మంగళవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి, బుచ్చి రామ్ ప్రసాద్ ను తిరుమల తిరుపతి దేవస్థాన దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ముఖ్యమైన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ కుటుంబాలకు కార్పొరేషన్ ద్వారా చేయూతనందించాలని ఆమె సూచించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం వంటి రంగాలలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి, సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

## ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భముగా ఫోటో-వీడియో గ్రాఫర్స్ మిత్రులందరికి ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఫోటో - వీడియోగ్రాఫర్స్ ఐక్యత వర్ధిల్లాలి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 19:**

పట్టణంలో స్థానిక చౌత్ర సెంటర్ గల మా డిజిటల్ స్టూడియో నందు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన అసోసియేషన్ ప్రెసిడెంట్ అభిరామ్ ఆధ్వర్యంలో ఈరోజు వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఘనంగాకెమెరా పితామహుడు లూయిస్ జాక్వెస్ మండే డాగురే కి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ సభ్యులందరూ ఐక్యమత్యం గా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలియచెప్పారు ఫోటోగ్రఫీ కెమెరా పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మూలాలి, సెక్రటరీ కృష్ణ బాబు, జాయింట్ సెక్రటరీ రాము, అశోక్, ట్రెజరర్ రెహమాన్, సభ్యులు మామిడి ప్రసాద్ మరియు అలంకార్ స్టూడియో నరేంద్ర, తిరుమల స్టూడియో భాస్కర్,మా డిజిటల్ స్టూడియో విక్రమ్,నాని,గోపి, బాషా, సుబ్బు, వాసు,శేఖర్ తదితరులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే ఆనందబాబు సమీక్ష



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 19:**

వేమూరు నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్ అధికారులతో గుంటూరు క్యాంపు కార్యాలయంలో రివ్యూ సమావేశాన్ని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో వేమూరు నియోజకవర్గంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పల్లె పండుగలో భాగంగా ఫేజ్-1, ఫేజ్ -2లో బీటీ రోడ్లు, డొంక రోడ్లు కలిపి 174 పనులకు గాను రూ 51 కోట్లు శాంక్షన్ అయ్యాయని,వాటి పురోగతి గురించి అధికారులు వివరాలు తెలియజేశారు.ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అలాగే,నాబార్డ్ కింద 3 పనులకు రూ 3.2 కోట్లు మంజూరయ్యాయని, వాటిని తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. డి ఎం ఎఫ్ కింద 3 పనులు టెండర్ దశలో ఉన్నాయని,వాటి అంచనా వ్యయం రూ 3.3 కోట్లు అని తెలియజేస్తూ, టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. వేమూరు నియోజకవర్గం మొత్తం మీద 12 ప్రధాన పనులను గుర్తించామని,వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని ప్రసన్న ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు.ఈకార్య క్రమంలో సమావేశంలో వేమూరు నియోజకవర్గానికి చెందిన 5 మండలాల పంచాయతీరాజ్ డి.ఈలు,ఏ.ఈలు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పీ-4 అమలుతో ఆర్థిక, సామాజిక అసమానతలకు స్వస్తి : ప్రత్తిపాటి

**రాష్ట్రంలో పేదిరిక నిర్మూనలతో పాటు...**

**ఏపీ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు : ప్రత్తిపాటి.**

**మాటలు తప్ప చేతలకు పనికిరానే వారే పీ-4ను తప్పుపడుతున్నారు : ప్రత్తిపాటి**

**అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేయడమే చంద్రబాబు విశ్వసనీయత : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 19:**

ప్రజారంజక పాలనతో కూటమిప్రభుత్వం ఏడాదిలోనే ప్రజల మనసులు గెలిచింది. సూపర్ -6 అమలుతో అన్నివర్గాల ఆదరాభిమానాలు పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిపనులు పరుగులు పెట్టిస్తున్నారు. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణతో పాటు మరోపక్క పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఆయన ఆలోచనలు వేగంగా అమల్లోకి వస్తున్నాయి. దానిలో భాగంగానే పీ-4 కార్యాచరణ దిశగా ముఖ్యమంత్రి సన్నద్ధమయ్యారు.

**నిరుపేద కుటుంబాల ఆర్థి, సామాజిక వృద్ధితో, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సదుద్దేశంతో, గొప్ప ఆశయంతో చేపట్టిన పథకమే పీ-4 . ఈ పథకం అమలుతో రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని దశలవారీగా రూపుమాపాలన్నదే ప్రభుత్వ ఆలోచన. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేలా చేయాలన్న సంకల్పం దిశగా ప్రభుత్వం సాగుతోంది. సంపన్నుల్ని పేదల్ని ఒకతాటిపైకి తీసుకొచ్చి, వారిమధ్య ప్రభుత్వం వారధిగా ఉండి.. పేదకుటుంబాలకు అవసరమైన ఆర్థిక, ఇతర సహాయ సహకారాలు అందించి, ఆయా కుటుంబాల్లోని వారికి అన్నివిధాలా చేయూతనిచ్చి, వారికి అండగా నిలవడమే ఈ పీ-4 ప్రధాన లక్ష్యం. అధికాదాయం ఉన్న సంపన్నవర్గాలు తమకు తోచినవిధంగా పేదలకు సాయం చేయడం ద్వారా, ఆర్థిక అసమానతలు తగ్గించి పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించినవారు అవుతారు. పథకం అమలుతో 2029 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, 2047 నాటికి దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ కీలకభూమిక పోషించాలన్నదే చంద్రబాబు ప్రధాన లక్ష్యం. అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేసిన చంద్రబాబు అనుభవంతో ఆయన ఆశయం నెరవేరి.. పేదల జీవితాల్లో గొప్ప మార్పులు రావాలని ఆకాంక్షిస్తూ..... పీ-4 అమల్లో మనమూ భాగస్వాములవుదాం.

**మాటలు తప్ప ...చేతలకు పనికిరాని వారే పీ-4 ని తప్పుపడుతున్నారు.**

పీ-4 అమలు అసాధ్యమంటూ... పేదరికం ప్రామాణికాలను తప్పుపడుతూ, రాష్ట్రంలో కోటికి పైగా పేద కుటుంబాలున్నయని చెబుతున్న వారు, గతంలో ఐదేళ్లు అధికారంలో ఉండి పేదరిక నిర్మూలను ఏంచేశారో ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో ఒక్క నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలోకి తీసుకురాలేని అసమర్థులుగా మిగిలిపోయారు. అదేపేదలిచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని లూఠీ చేసి, లక్షలకోట్లు కొల్లగొట్టారు. అలాంటి వారు మాటలకు తప్ప.. చేతలకు పనికిరారని అర్థంచేసుకున్నారు కనుగే.. ప్రజల వారిని 11 స్థానాలకు పరిమితం చేశారు. చంద్రబాబుపై ఉన్న అసూయ, అక్కసును... ప్రభుత్వంపై.. వ్యవస్థలపై.. పథకాల అమలుపై చూపినంత కాలం వారి ఆలోచనల్లో మార్పురాదు. ప్రజల సంతోషాన్ని భరించలేని వారి సంకుచిత మనస్తత్వాలే వారిని శాశ్వతంగా సమాజానికి..రాష్ట్రానికి, చివరకు తమచుట్టూ ఉన్నవారికి కూడా దూరం చేస్తాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# ఐలవరం అద్దేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

మండలం లోని ఐలవరం,అద్దేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అధిక వర్ష సూచన కారణంగా వరి మరియు ఇతర పైర్లకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఉన్నందున రైతులు అందరూ శ్రద్ధ వహించి,వరి పొలాల్లో మిగులు నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కలుపు విపరీతంగా పెరుగుతుంది కావున,వరి నారుమడి మరియు ప్రధాన పొలంలో కలుపు ఉధృతిని తగ్గించటం కోసం అంతర సాగు చేసుకోవాలని కోరారు. పార్తీనియం(వయ్యారి భామ)అవగాహన వారం లో భాగంగా, ఏఓ మాట్లాడుతూ వయ్యారిభామ పొలంలో కలుగ చేసే నష్టాలని,అది మానవుల ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. వయ్యారి భామ పెరగనీయ కుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు కారంకి లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి. అఖిల,వి.ఎ.ఎ లు మహీంద్ర,ప్రవీణ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల నుంచే స్వాతంత్ర్య ఉద్యమం మొదలైంది –రామచంద్ర రాజు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.19**

భారతీయ విద్యాభవన్ లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర రాజు, జిల్లా అధ్యక్షులు మదన్ పురోహిత్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ లక్ష్మీపతి పాల్గొన్నారు. ఈసందర్భంగా రామచంద్ర రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఈగణేష్ ఉత్సవ సమితి పనిచేస్తుందని తెలిపారు. నగరంలో గణేష్ మంటపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా ఈ జిల్లా సమితిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాల్లో సంప్రదాయ వస్త్రాలు ధరించి, దైవత్వం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ట్రాఫిక్ కు అడ్డంకులు లేకుండా మంటపాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా గణేష్ ఉత్సవ సమితి లోగోను ఆవిష్కరించి, కరపత్రాలను విడుదల చేసారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో శబ్ద కాలుష్యం లేకుండా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ప్రభుత్వం వారు కూడా మండపాలలో ఏర్పాటు విషయంలో సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు మదన్ పురోహిత్ జిల్లా ఉపాధ్యక్షులు హరిహర రాయల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నలూరి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు కంచర్ల ఆంజనేయులు, బఫెన్ మావ్య, నంబూరి సుబ్బారావు, తాడికొండ సాయికుమార్, మల్లా శివకృష్ణ, రవి శ్రీనివాస్, కాకాని పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 26వ రోజు కామాక్షి అమ్మవారి

### శ్రావణ మాస పూజలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 19**

మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణ మాసం 26వ మంగళవారం మద్దుల శ్రీనివాసు– అంక సరస్వతి దంపతుల గృహములో శు క్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకం పారాయణ తదుపరి సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ కామాక్షి దేవి అయిదు రూపాయల లో కొలువై ఉందారని,గాయత్రీ మండపంలో ఉన్న దేవి మూలదేవతగా నాలుగు గోడలు 4 వేదాలుగా, 24 స్తంభాలు గాయత్రి మంత్రంగా ,24 అక్షరాలు గాయత్రి మంత్రంగా ,24 అక్షరాలుగా భావిస్తారనీ, అమ్మవారిని కామాక్షి ,స్వర్ణ కామాక్షి, అంజన కామాక్షి, ఉత్సవ కామాక్షి ,అనే నాలుగు రూపాల్లో కొలువై ఉన్నారని అరుణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మటూరు గృహలక్ష్మి,దర్శి శశికళ, బి సుజాత,బూర్లె హేమ పద్మ, ధనలక్ష్మి, సూర్యప్రభ,శ్రీదేవి, రాజ్యలక్ష్మి,మాలతి, లలిత,అనురాధ, కమిటీ సభ్యులు మరియు భక్తుల పాల్గొన్నారు.

## నందమూరి పద్మజ మరణవార్త తీవ్రంగా కలచివేసింది : ప్రత్తిపాటి

*శ్రీమతి పద్మజ మరణం నందమూరి, దగ్గుబాటి కుటుంబాలకు తీరనిలోటు*

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 19:**

నందమూరి జయకృష్ణ సతీమణి, స్వర్గీయ నందమూరి తారకరామారావు పెద్దకోడలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ చంద్రబాబునాయుడి సోదరి సమానురాలైన శ్రీమతి నందమూరి పద్మజ మరణవార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. అనారోగ్య సమస్యలతో ఆమె ఈ లోకాన్ని వీడి వెళ్లిపోవడం మిక్కిలి బాధాకరం. దగ్గుబాటి వారి ఆడబిడ్డ.. నందమూరి వారి కోడలు అయిన పద్మజ మరణం ఇరు కుటుంబాలకు తీరని లోటు అనే చెప్పాలి. పద్మజ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఆమె కుటుంబసభ్యులకు, నందమూరి, నారా, దగ్గుబాటి అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రిపేర్ సంస్థ తరపున టీ షర్టు పంపిణీ

**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 19**

వేటపాలెం మండలం కొత్తపాలెం గ్రామం నందు ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో యువతి యువకులకు గేమ్స్ మరియు స్పోర్ట్స్ పై ఆసక్తి కలిగిన యువతీ,యువకులకు ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున టీ షర్టు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ మేనేజర్ చీరాల ప్రిపేర్ సేవా సంస్థ సీనియర్ ఎంప్లాయిస్ ఎస్వీ రమణారెడ్డి , ఎం వెంకటేశ్వర్లు కోఆర్డినేటర్ ఆశ మరియు కమ్యూనిటీ హెల్త్ నర్సులు హెప్సీబా, స్వాతి,మంజుల రాజకుమారి,నాగజ్యోతి, మెర్సీ,శ్రీలేఖ , ప్రసన్న కుమార్ మరియు ఆ గ్రామంలోని రైతులు యువతీ యువకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్–చీరాల ఎం. పరమేశ్వరయ్య మాట్లాడుతూ యువతీ, యువకులకు ఎడ్యుకేషనల్ లోన్స్,బిజినెస్ లోన్స్, సబ్సిడీ లోన్స్,గొర్రెలు,కోళ్ల పెంపకం కు లోన్స్ పిల్లల చదువులకు కావాల్సినటువంటి లోన్లు సబ్సిడీ రూపంలో అందిస్తామని మరియు చదువుకునే పిల్లలు 14 సంవత్సరముల వయసు నుంచే చక్కగా స్పోర్ట్స్



పై మంచి అవగాహన మరియు నైపుణ్యాలను పెంచుకొని స్పోర్ట్స్ ద్వారా కూడా మంచి ఉపాధిని పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రిపేర్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను



అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రిపేర్ సీనియర్ సిబ్బంది మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రకృతి వ్యవసాయ లాభాలు, కషాయాలు,మల్టీ గ్రైన్స్ పురాతన వ్యవసాయ పద్ధతులను తెలియజేయడం జరిగింది.

## షేక్ నసీమా కు నియామక పత్రం అందజేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు



**విజయవాడ రూరల్, పెన్ పవర్, ఆగస్ట్,19:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక ప్రాంతంలో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిల్డర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గం వైయస్సార్ కాలనీ ప్రాంతానికి చెందిన సోదరీమణి షేక్ నసీమా తో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. నేను కూడా మీరు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని అన్నారు అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ వైయస్సార్ కాలనీ అధ్యక్షురాలిగా షేక్ నసీమా ను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ఈ సందర్భంగా అజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక్కొక్క నియోజకవర్గ సేవా కార్యక్రమంలో భాగంగా 44 నెలల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఎంతోమంది సోదరీమణులు వివాహానికి ఆర్థికంగా , నిత్యవసరసరుకుల రూపంలో అలాగే తోపుడు బండ్లు కుట్టు మిషన్లు బడ్డీ కోట్లు అందచేస్తూ విద్యకు వైద్యానికిపేద ముస్లిం వర్గానికి ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ సహకరించడం జరిగిందని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ వేదం ముస్లిం వర్గాలకు ఒక కుటుంబంలో ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధులు అండగా ఉంటామని అన్నారు మేము చేసే సేవా కార్యక్రమాలు నచ్చి ఈరోజు మా కమిటీలో జాయిన్ అయినా సోదరీమణి షేక్ నసీమా కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ద్వారా మరింత మందిని కమిటీలు జాయిన్ చేసే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ కమిటీలో అందరూ భాగస్వాములవారని సేవా భావం కలిగిన మహిళ సోదరీమణులకు వారికి ఎప్పుడూ మా కమిటీ తీసుకునే దానికి మహిళలకు కమిటీలో ఒక మంచి బాధ్యత వారిగా అప్పజెప్పడానికి ముందు బాగానే ఉంటుందని ఈ సందర్భంగా తెలుపుతూ మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేసే దానికి మీ అందరి సహకారం కావాలి మీరందరు కమిటీలో జాయిన్ అవ్వాలని త్వరలో వైయస్సార్ కాలనీలో పూర్తి కమిటీని ఏర్పాటు చేయాలని షేక్ నసీమాను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, ఆజాద్ ముస్లిం కమిటీ 64వ డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ జానీ, 61 డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్లా కమిటీ మహిళా ప్రతినిధులు షమిమ్, ఫర్జానా తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభమైనందున పనుల వేగావంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి మేయర్ కోవెలమూడి రవీంద్ర



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 19**

స్థలాలు లేదా భవనాలు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్లు, నష్ట పరిహారం అందిస్తామని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో శంకర్ విలాస్ వంతెన నిర్మాణంకు సంబందించి కోర్ట్ కేసులు దాఖలు చేసిన వారితో నగర మేయర్, కమిషనర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన పనుల్లో భాగంగా ఇప్పటికే పిల్లర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజల సౌకర్యం దృష్ట్యా వంతెన పనులు వేగంగా జరిగేల కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కోర్ట్ కేసులు దాఖలు చేసిన వారు కూడా ప్రజలకు సహకరించాలని, వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఆయా భవన యజమానులు కోరిన విధంగా వారి సర్వేయర్ల సమక్షంలోనే జిఎంసి, జిల్లా సర్వేయర్ల బృందం వంతెన నిర్మాణ ప్రాంతాన్ని మాస్టర్ ప్లాన్ మేరకు రీ సర్వే చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ సర్వేలో ఏమైనా లోపాలు ఉంటే అందుకు అనుగుణంగా మార్పులు చేయడానికి కృషి చేస్తామన్నారు. కనుక నగరానికి కీలకమైన శంకర్ విలాస్ వంతెన పనుల వేగవంతంకు సహకరించాలని, పనులను ఏడాదిలోపే పూర్తీ చేయడానికి ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, బ్రాడిపేట, అరండల్ పేట భవన యజమానులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలు, బ్లాక్స్ స్పాట్స్ లేకుండా ప్రజారోగ్య అధికారులు, భాధ్యత తీసుకోవాలి, కమిషనర్ పులి శ్రీనివాసులు.

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.19.**

ప్రజలకు కూడా రోడ్ల మీద వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్గించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం శ్రీనివాసరావుతోట, సాయి నగర్, పొత్తూరు తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్యం, అభివృద్ధి పనులు, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారిగా పారిశుధ్యంపై అధికారులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్ల మీద చెత్త ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రతి రోజు ఇంటి వద్దకు చెత్త సేకరణకు వచ్చే సమయంపై అవగాహన కల్గించాలని, రోడ్ల మీద వేసే వారికి అపరాధ రుసుం విధించాలన్నారు. మధ్యాహ్నం డ్రైన్ కల్వర్ట్ ల శుభ్రం చేయాలన్నారు. యూజీడి మ్యాన్ హోల్స్ దగ్గర ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు ఏమినిటి కార్యదర్శులు గమనిస్తూ, సమస్యను గుర్తిస్తే యూజీడి వర్కర్స్ ద్వారా పరిష్కారం చేయాలని ఆదేశించారు. వార్డ్ ల వారీగా అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పాటించని ప్రాంతాల్లో సంబందిత అధికారులు, కార్యదర్శులే భాధ్యత వహించాలన్నారు. పిజిఆర్ఎస్ కి పొత్తూరు నుండి ఇచ్చిన ఆర్జీలను క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సాయినగర్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, నిబందనల మేరకు నిర్మాణాలు జరిగేలా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనధికార, అక్రమ నిర్మాణాలను తొలిదశలోనే అడ్డుకోవాలన్నారు.





పర్యటనలో డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి: జేపసీ



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు19**

చీరాల మసీదు సెంటర్లో బాపట్ల జిల్లాను దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జిల్లాగా పేరు మార్చాలని అదేవిధంగా చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చీరల కేంద్ర జిల్లా జేపసీ కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఆగస్టు 29వ తారీఖున బాపట్ల కలెక్టర్ ఆఫీస్ నందు అర్జీలు స్వీకరించడానికి జిల్లాల పునర్విభజన మంత్రుల సంఘం రానున్నది కావున చీరాలను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్ల జిల్లాకు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి అనేటటువంటి నినాదంతో చీరాలలో ఉండేటువంటి అన్ని రాజకీయ పార్టీలు మరియు వ్యాపార సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాలు మరియు వివిధ రకాల సంఘల నాయకులందరూ కలిసి వచ్చి 29వ తారీఖున కలెక్టర్ ఆఫీసులో చీరాల ఆకాంక్షను అర్జీల రూపంలో తెలియ పరచవలసిన గా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ప్రజా సంఘ నాయకులు మేడ వెంకట్రావు, శీలం రవి, జనసేన నాయకులు శివప్రసాద్ , బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు జిలానీ, నాయి బ్రాహ్మణ సేవ సంఘ నాయకులు సత్యనారాయణ వెంకటస్వామి ,సత్యం , ఎస్ సి సెల్ నాయకులు చిట్టి బాబు ,సీనియర్ సిటిజన్ నాయకులు హరి హరరావు, రామారావు, రైతు సంఘ నాయకులు , వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ లీగల్ సెల్ సభ్యుల నియామకం






**వేటపాలెం,పెన్ పవర్, ఆగస్టు 19**

ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా; లీగల్ సెల్ సభ్యులను నియమించడం జరిగింది. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ యూత్ అధ్యక్షులు సయ్యద్ షకీల్ అహ్మద్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిలుగా;రాష్ట్ర లీగల్ సెల్ ఇంచార్జ్ అద్దంకి వాసులు షేక్ జబ్బార్,;స్టేట్ సెక్రటరీ ;షేక్ మీరసా బాబు పాల్గొని అసోసియేషన్ లో నియమించబడ్డ లీగల్ సెల్ సభ్యులకు నియామక పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ్; సభ్యులుగా చీరాల కు చెందిన అడ్వకేట్ షేక్ సిరాజ్, చినగంజాం కు చెందిన;అడ్వకేట్;షేక్ మొహమ్మద్;లను నియమించడం జరిగింది. ముస్లిం లకు న్యాయ పరమైన సమస్యలు ఏమైనా ఎదురైతే;లీగల్ సెల్;సభ్యులను;ఎప్పుడైనా సంప్రదించవచ్చు.;కార్యక్రమంలో బాపట్ల జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాజ్, షేక్ ఖదీర్ బాషా,;పలువురు ముస్లిం పెద్దలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉల్లాస్-అక్షర ఆంధ్ర అక్షరాస్యతా పై శిక్షణా కార్యక్రమం






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ఉల్లాస్–అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమం పై ఒంగోలు కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.యస్ హాలులో జిల్లా కలెక్టరు ఎ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా అధికారుల సమక్షంలో ఎం.పి.డి.ఓ., ఎం.ఇ.ఓ., డి.ఆర్.డి.ఎ–ఎ.పి.యం., డి.డబ్ల్యు.యం.ఎ– ఎ.పి.ఓ., నగరపాలక కమీషనర్లు, సిటీ మిషన్ మేనేజర్లకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమము మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, ఉల్లాస్– అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, దీనికి సంబందించి సంబంధిత జిల్లా అధికాలందరూ తమ సహకారం, తోడ్పాటు అందించాలని తమ ప్రసంగంలో కోరారు. 15–59 సం? ల మధ్య నిరక్షరాస్యులైన వయోజనులకు ఉద్దేశించిన సాంకేతికత, వయోజన విద్య అందుబాటులోకి తెచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వచ్ఛంద బోధకులుగా కనీసం 10వ తరగతి విద్యార్హత గల వారు ఎవరైనా సరే 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయవలసి ఉంటుందని చెప్పారు. ఇది స్వచ్ఛందంగా జరిపే కార్యక్రమమని తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ బి. వెంకాయమ్మ మాట్లాడుతూ, నిరక్షరాస్యులైన యస్.హెచ్.జీ మహిళలకు ఉల్లాస్–అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము ఒక వరమని పేర్కొన్నారు. జెడ్.పి., సి.ఇ.ఓ ఎం.పి.డి.ఓ లకు., డి.ఆర్.డి.ఎ., పి.డి. ఎ.పి.యం లకు, మెప్మా పి.డి. సి.యం.యం., సి.ఓ., ఆర్.పి లకు, డ్వామా పి.డి. ఎ.పి.ఓ లకు, డి.ఇ.ఓ గారు ఎం.ఇ.ఓ లకు ఉల్లాస్–అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమము గ్రామ స్థాయిలో విజయవంతం అగుటకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు బి.జగన్మోహన రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారులు మరియు గణాంక అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల అర్హులకు మరొక అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 19:**

చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్‌ను చేపట్టింది. చిలకలూరిపేట పురపాలక సంఘంలో 255 మంది లబ్ధిదారులు అనర్హులుగా తేలారు. అయితే, ప్రభుత్వం వారికి మరో అవకాశం కల్పించింది. నిజంగా అంగవైకల్యం ఉన్నవారు అప్పీల్ చేసుకోవచ్చు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ, "అప్పీల్ చేసుకున్న వారి దరఖాస్తులను పీడీడీఆర్డీఏకు పంపిస్తాము. అక్కడ నుండి డీఎంహెచ్ఓ కి పంపిస్తారు. అనంతరం నోటీసు జారీ చేసి, డాక్టర్ల బృందంతో మరోసారి వెరిఫికేషన్ చేయిస్తారు. 40 శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉంటే అనర్హులుగా, 40 శాతం కంటే ఎక్కువ ఉంటే మళ్లీ పెన్షన్ పునరుద్ధరిస్తారు" అని తెలియజేశారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పి. శ్రీహరి బాబు కోరారు.

# వినాయక చవితి పండుగ వేడుకలకు ఆహ్వానం

*ముత్యాల వెంకట సుబ్బారెడ్డి*



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 18**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29 తేదీ లలో వినాయక చవితి వేడుకలు నిర్వహించనున్నట్లు మాజీ జెడ్పిటిసి ముత్యాల వెంకట సుబ్బారెడ్డి లక్ష్మీదేవి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి పండుగ వేడుకలను జరుపుకొనుటకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మా గ్రామంలో గణపతి ఆలయం నిర్మించిన తరువాత తొలి పండుగ కావడంతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఆగస్టు 27 న పంచామృత అభిషేకం, ప్రత్యేక గణపతి పూజ, అర్చన, సాయంత్రం సత్య హరిచంద్ర నాటకం 28 న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం ఆర్కెస్ట్రా 29 న గణపతి హోమం, స్వామివారి లడ్డు, కలశం పాటలు అనంతరం స్వామివారి ఊరేగింపు తదుపరి నిమజ్జనం కార్యక్రమం సాయంత్రం భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అలాగే పండుగ మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు గ్రామస్తులు, భక్తులు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా వేడుకలకు విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.

# వినాయక విగ్రహానిక ఏర్పాటుకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ షేక్షావలి**





**పెద్దదోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

మండల పరిధిలోని అయినముక్కల దాసరి కాలనీలో రాబోయే వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకుని విఘ్నేశ్వరుని ప్రతిమను ప్రతిష్టించేందుకు స్థానిక యువత సన్నాహాలు ప్రారంభించారు. ప్రతిమ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సేకరణలో భాగంగా, పెద్దదోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, వై ఎస్ ఆర్ సి పి పార్టీ టీఎన్టియుసి అధ్యక్షులు షేక్ షేక్షావలి గారు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంలో దాసరి కాలనీ యువత ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర ప్రతిమ ఏర్పాటు కమిటీ సభ్యులు సాయి, శివ, బన్నీ, మల్లికార్జున, శ్యామ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి న్యాయస్థానాలలో పోస్టుల భర్తీకి పరీక్షలు

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం వివిధ న్యాయస్థానాలలో ఖాళీగా ఉన్న స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఫీల్డు అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, కాపీయిస్టులు, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్లు, ఆఫీసు సబార్డినేట్లు పోస్టుల భర్తీకి పరీక్షల నిర్వహణ బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 24వ తేదీవరకు జరుగుతాయి. పరీక్షలను పూర్తిగా, పారదర్శకంగా నిర్వహించేందుకుగాను జిల్లాలోని ఒంగోలులో నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సొసైటీ యాక్షన్ ఇండియా (మామిడిపాలెం) బ్రిలియంట్ కంప్యూటర్స్ (భాగ్యనగర్– కేబీ రెస్టారెంట్ ఎదురుగా), రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్(వల్లూరు), కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (మార్కాపురం), డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (మార్కాపురం)లను ఎంపికచేశారు. కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించే ఈ పరీక్షలు 3 షిఫ్టులలో జరుగుతాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9గంటలనుంచి 10.30 గంటలవరకు, రెండవ షిఫ్టు మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2గంటల వరకు, మూడవ షిఫ్టు సాయంత్రం 4గంటలనుంచి 5.30 గంటలవరకు నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి పావుగంట ముందు వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితులలోను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా 6948 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమతమ హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకునేలా అవకాశం కల్పించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట హాల్టిక్కెట్ తోపాటు అందులో సూచించిన ఫోటో గుర్తింపు కార్డు తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, కాపీయిస్టులు, డ్రైవర్లు, టైపిస్టులు వారి వారి విభాగాలకు నిర్వహించిన పరీక్షలలో విజయవంతమైన వారిని స్కిల్ టెస్టుకు పిలుస్తారు. అంతే తప్ప ఏ ఒక్క విభాగానికి ఇంటర్వ్యూ ఉండదు. పరీక్షలు పూర్తిగా మెరిట్ ఆధారితంగా జరుగుతాయి. కనుక పుకార్లను నమ్మవద్దు. ఉద్యోగం కోసం ఎటువంటి వారికి కూడా డబ్బులు చెల్లించడం, ప్రలోభాలకు గురికారాదు. హాల్ టిక్కెట్ల డౌన్లోడ్లో ఏవైనా సాంకేతికపరమైన లోపాలు ఉంటే –సహాయం కోసం 08632372752కి కాల్ చేయగలరు. లేదా మెయిల్ ఐడిను సంప్రదించవచ్చు. శాంతియుత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి పిలుపునిచ్చారు.

# ఓక్లాండ్ విశ్వవిద్యాలయంతో క్విస్ ఒప్పందం

## - అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా అడుగులు

## - విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, గ్లోబల్ స్థాయిలో అధునాత విద్యను అందించే విధంగా క్విస్ మరో మైలు రాయిని చేరు కుంది. అమెరికాలోని మిచిగాన్ లో ప్రముఖ ఓక్లాండ్ విశ్వవిద్యాలయం, క్విస్ విద్యాసంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగినట్లు యాజమాన్యం తెలియజేసింది. ఈ మేరకు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఓక్లాండ్ విశ్వవిద్యాలయంలోని డెసిషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగం చైర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయన్ సుగుమారన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. క్విస్ కి చెందిన విద్యార్థులు ఓక్లాండ్ లో జరిగే ఆర్టికల్ ప్రోగ్రామ్ లో, ముఖ్యంగా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు ఉపయోగపడుతుంది. ఏటా దాదాపు 20 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనవచ్చు. దీని ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి కోర్సులు, సర్టిఫికెట్లు రావడమే కాకుండా గ్లోబల్ గా కూడా గుర్తింపు లభించనుంది. ఇలాంటి ఒప్పందాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో క్విస్ విద్యాసంస్థలు ఎప్పుడు ఉంటాయని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ ఎంవోయూ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ప్రొఫెసర్ జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోకరమైన ఎంవోయూ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు.

# నల్లమడుగుల, శీలంవారిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగష్టు 19**

అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొత్తగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని వ్యవసాయ అధికారి పి. మధుబాబు అన్నారు మండలంలోని నల్లమడుగుల మరియు శీలంవారిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పి మధుబాబు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొత్తగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని రైతులు నీ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 20 లోపు సంప్రదించాలని కోరారు ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని, రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 31 వరకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు యన్. రమేష్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 'శక్తి యాప్'పై విద్యార్థులకు అవగాహన




**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 19**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ చైతన్యపురిలోని ఎంపీపీ స్కూల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ శక్తి టీమ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు 'శక్తి యాప్' ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై నాదెండ్ల ఎస్సై అవగాహన కార్యక్రమం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 19:**

నాదెండ్ల : మండలంలోని గణపవరం గ్రామంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై మంగళవారం సాయంత్రం గ్రామస్తులతో నాదెండ్ల ఎస్సై పుల్లారావు ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పుల్లారావు మాట్లాడుతూగణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు నిర్వహించేటప్పుడు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సౌండ్ సిస్టమ్స్ వల్ల ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనకవోలులో గంగమ్మ తల్లి కుంభాభిషేకం...

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 19**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం అనకవోలు గ్రామం నందు శ్రీ గంగమ్మ అమ్మవారి కి కుంబాభిషేకం నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది అమ్మవారి యొక్క కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ గ్రామస్తులపై ఉండాలని. అమ్మవారికి నైవేద్యాలు తీర్థప్రసాదాలు అమ్మవారికి సమర్పించడం జరిగింది. గ్రామ పెద్దలందరూ కలిసి ప్రతి సంవత్సరం కొంత కొంతగా అభివృద్ధి చేస్తూ గంగమ్మ వారి వేడుకలను ఇంకా ఘనంగా నిర్వహించేటట్టు గ్రామ పెద్దలు తెలియపరచడం జరిగింది గంగమ్మ తల్లి చల్లగా చూడాలని ఆమె కరుణ కృప కటాక్షాలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ప్రజలందరూ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నల్లగుంట్ల. కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

మండలం లోని నల్లగుంట్ల మరియు కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ. సాగు చేసిన మొక్కజొన్న పంట ను క్షేత్ర సందర్శన చేసి రైతులకు మొక్క జొన్న పంట లో ఎరువుల యాజమాన్యం మరియు సస్య రక్షణ చెర్యలు గురించి రైతులకు తెలియజేయడము జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న ఈ-పంట డిజిటల్ సర్వే, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కౌలు రైతులకు కౌలు కార్డులు గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ శేఖర్ గారు, గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఒంగోలు కళా ఉత్సవాలు ప్రారంభం

**హాజరుకానున్న సినీ రంగ ప్రముఖులు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగష్టు 19**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని నేటి నుండి 24వ తేదీ వరకు ఒంగోలులో ఒంగోలు కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం ఒంగోలు పివిఆర్ హైస్కూల్ ఆవరణలో కళ ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్ ను ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్యలు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ రామకృష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ అధ్యక్షులు మనోహరనాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుల ఆటపాట మాట కార్యక్రమం స్థానిక సిబిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో సాయంత్రం 6:00 నుండి ప్రారంభమవుతాయని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నల్లూరి వెంకటేశ్వర్లు, తమ్మారెడ్డి భరద్వాజ, జయరాజు, బాబ్జి, మాదాల రవి, మద్దినేని రమేష్ తదితర సినీ రంగ ప్రముఖులు ప్రజా వాగ్గేయకారుడు ఏపూరి సోమన్న, నూక తోటి శరత్ తదితర ప్రజా కళాకారులు రచయితలు పాల్గొంటారని వీరితో పాటు అనేకమంది ప్రజానాట్యమండలి కళాకారుల నాటికలు అనేక విప్లవ గేయాలకు డ్యాన్సులు స్కిట్లు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు. నేడు సమాజం ఎదుర్కొంటున్నటువంటి అనేక ప్రజా సమస్యలను ఇతివృతంగా తీసుకొని నూతన కళారూపాలను తయారుచేసి ప్రదర్శించబోతున్నామని వారు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్, తదితరులు పాల్గొని సందేశాలు ఇస్తారని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## 20వ తేదీ పోసుపల్లి, మొట్టుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 19**



కొమరోలు మండలం రెడ్డి చర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పోసు పల్లె, మొట్టుపల్లి గ్రామాలకు ఈనెల 20వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని కొమరోలు విద్యుత్ శాఖ ఏ ఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా కొమరోలు మండలంలో అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటు పనులలో భాగంగా ఈనెల 20వ తేదీ పోసుపల్లి ,మొట్టుపల్లి గ్రామాల పరిధిలో కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందువల్ల సదరు రెండు గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని శ్రీనివాసులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ మంగళవారం ఒంగోలులోని క్విజ్ ఇంజినీరింగ్ కాలేజీ లో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం, కొరియర్ పేరుతో మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా ఎవరు కూడా వారి డబ్బులను ఊరకనే ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలని, అత్యాశలకు పోకూడదని, ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేసి వారికి అవగాహన కలిగించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సి.ఐ సూర్యనారాయణ సూచించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది.

## అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం కీలకం - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ విషయంలో ఎంపీడీవోలు ప్రధాన పాత్ర పోషించాలని ఆమె చెప్పారు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏపీఎంలు, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్. శాఖల ఏ.ఈ.ఈ. లతో సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రధాన బాధ్యత ఎంపీడీవోలదే అన్నారు. అందుకే డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్డిఏ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రతి బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సమావేశ మినిట్స్ వివరాలను తనకు పంపించాలన్నారు. ఎంపీడీవో ప్రతివారం నాలుగు సచివాలయాలను తనిఖీ చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. పంచాయతీ కార్యదర్శులను రేషనలైజ్ చేయాలని, క్లాప్ మిత్రాలకు జీతాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కాగా, తమ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ వర్షాలు కురుస్తున్నందున పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాలో ఏమాత్రమూ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున ఈ మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితులను వినియోగించుకోవాలన్నారు. నీటి సంరక్షణ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయటంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరులోగా ఇంకుడుగుంతలు అన్నింటినీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్ , డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, డిఆర్డిఏ పి.డి.నారాయణ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. నిషాద్, డి.ఎల్.డి.వో.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒంగోలు మెడికల్ కాలేజీలో రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం మంగళవారం ఒంగోలులోని మెడికల్ కాలేజీ నందు ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, ప్రసన్న, ఏసురత్నం, శ్రీనివాసులు, అంకబాబు లతోపాటు మెడికల్ కళాశాల ఉద్యోగులు విజయ లక్ష్మీ, శ్రీనివాస యాదవ్, బాబురావు ,రాజేష్, కార్తీక్, దినకర్, ప్రభావతి, చాందిని ,రమేష్ బాబు, లావణ్య, పద్మలత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు సైబర్ క్రైమ్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు





**దొనకొండ ఆగష్టు 19 పెన్ పవర్**

మండలంలోని పోలేపల్లి పంచాయతీలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లోన్ అమౌంట్ అవసరం ఉండి ఏ విధమైన తాకట్టు పెట్టలేని వారు ఈ సైబర్ ఫ్రాడ్ లోన్స్ కి ఎక్కువ గురవుతున్నారు. అనగా ఆండ్రాయిడ్ ఫోన్లోని ప్లే స్టోర్ లో నుండి తెలియని లింకు క్లిక్ చేయడం ద్వారా యాప్ ఇన్స్టాల్ చేసుకుని అక్కడ అడిగిన తమ యొక్క వ్యక్తిగత సమాచారం మొత్తం అనగా జీతం ఎంత ,ఆధార్ కార్డు నెంబర్, పాన్ కార్డు నెంబర్ ,బ్యాంక్ అకౌంట్ నెంబర్, సెల్ఫీ మరియు కెమెరా యాక్సెస్ గ్యాలరీ యాక్సెస్ కాంటాక్ట్ నెంబర్స్ వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇచ్చేస్తున్నారు .ఈ ఇన్ఫర్మేషన్ తీసుకున్న వాళ్లు లోన్ ఇచ్చిన అమౌంట్ వడ్డీతో సహా పూర్తిగా వచ్చిన కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బుల కోసం లోన్ తీసుకున్న వ్యక్తిని అనేక రకాలుగా వేధిస్తున్నారు. అనగా ఆ వ్యక్తి యొక్క కాంటాక్ట్స్ నెంబర్స్ అందరికీ వీరి పేరు మీద వీరి ఫోన్ నెంబర్ నుండి అశ్లీల చిత్రాలు మాటలు అశ్లీల ప్రచురణాలు పంపడంతోపాటు వీరి యొక్క గౌరవం భంగం పరిచే విధంగా వీరిని దొంగల గాను రేపిస్టులుగాను శాడిస్టులు గాని భయంకరమైన రోగస్తులుగాను ఇతని గురించి సందేశాన్ని అందరికీ పంపిస్తున్నారు వ్యక్తి మొబైల్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకున్నప్పటికీ ఈ సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపించడం ఆపటం లేదు కనుక తెలియని యాప్స్ ఇన్స్టాల్ చేసుకునే ముందు మరియు మన వ్యక్తిగత సమాచారం ఇచ్చే ముందు ఎంతో జాగ్రత్తగా ఉండాలి మరియు ఇలాంటి నేరాలు పాల్పడితే వారి కి రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు మరియు బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులను విద్యార్థులు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పడం జరిగింది అనంతరం పాఠశాల సిబ్బందికి శక్తి యాప్ గురించి మరియు అదే విధంగా పనిచేస్తుంది ఆపద సమయంలో అది ఏ విధంగా ఉపయోగపడుతుంది ఈ యాప్ లో ఉండే సమగ్రత సమాచారం గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఆదిమూలపు ప్రభుదాస్ పాఠశాల సిబ్బంది ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలి

**వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి**



**త్రిపురాంతకం పెన్ పవర్ ఆగష్టు 19**

త్రిపురాంతకం మండలంలోని వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి సోమవారం నాడు నడిగడ్డ, త్రిపురాంతకం గ్రామంలో నీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయటం జరిగింది, యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినట్లయితే, అధిక ధరలకు ఎరువుల అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుబాటులో యూరియాని అందుబాటులో ఉంచామని రైతుల అవసరాల కావలసిన మేరకు తెప్పించి అందుబాటులో ఉంచుతామని తెలియజేయసినారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 19**

విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన బుధవారం డి 3 సెక్షన్ పరిధిలో చెన్నకేశవమాన్యం, సోనియాగాంధీ నగర్, రెవెన్యూ కాలనీ, ఎన్ టి ఆర్ పార్క్ , సుజాత నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.